www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 146 | హైదరాబాద్ | గురువారం | 14-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఆ విషయాన్ని బీజేపీ ఇకనైనా గుర్తించాలి.



**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**

ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల నియామకాలను సుప్రీంకోర్టురద్దు చేయడంపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. 'మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని గౌరవించకుంటే పరాభవం తప్పదని బీజేపీ ఇకనైనా గుర్తించాలి. ఆనాడు గవర్నర్‌ను అడ్డుపెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో సిఫార్సు చేసిన ఎమ్మెల్సీల నియామకాలను బీజేపీ కుట్ర పూరితంగా అడ్డుకున్నది. వారి నియామకం పెండింగ్‌లో ఉండగానే కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఇద్దరిని ఎమ్మెల్సీలుగా నియమించింది. వారి శాసన మండలి సభ్యత్వాలు రద్దు చేస్తూ ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం బీజేపీకి చెంపపెట్టు. ఇకనైనా రాజ్యాంగాన్ని గౌరవించి గవర్నర్, రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు ఆమోదం తెలపాలి.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలి' అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంతో రిజర్వాయర్లు నింపండి

- సకాలంలో నింపకపోవడంతో రైతన్న ఇక్కట్లు
- ప్యాకేజీ-6 నుంచి నీటి పంపింగ్ చేయాలి
- భారీ వర్షా లతో గోదావరిలో పెరిగిన ఇన్ ఫ్లో
- మంత్రి ఉత్తమ్‌కు మాజీ మంత్రి హరీశ్ లేఖ

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్ ):** కాళేశ్వరం మోటార్లు వెంటనే ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. రిజర్వాయర్‌లలో సకాలంలో నీటిని నింపక పోవడంతో పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. బుధవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్లు మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్‌లను నింపి సుమారు 5లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకెజ్6 వద్ద గల మోటార్లను ఆన్‌చేసి నీటి పంపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పంటసాగుకు నీరు లేక ఆందోళనలో రైతులు వానాకాలం పంట సీజన్‌లో రైతులు ఇటు వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపక పోవడం ద్వారా పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టడం కోసం సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్‌లను ఆన్ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగమైన శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 20టీఎంసీలు, ప్రస్తుత 14 టీఎంసీ ల నీటి లభ్యత ఉన్నదని, కడెం నుంచి దాదాపు 22,300 క్యూసెక్కుల వరద ఉందని, శ్రీరాం సాగర్ ప్రాజెక్టులో (ఎస్ఆర్ఎస్పీ) పూర్తి నీటి సామర్థ్యం 80టీఎంసీలు, ప్రస్తుతం 45 టీఎంసీల నీటి లభ్యత ఉన్నదన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన గోదావరిలో ఇన్ ఫ్లో పెరిగినదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్యాకెజ్ 6 వద్ద గల నంది పంప్‌హౌస్‌లోని మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించాలన్నారు. మిడ్ మానేరు, అన్నపూర్ణ (అంతగిరి), రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ తదితర రిజర్వాయర్‌లను నింపాలని డిమాండ్ చేశారు. లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు, ప్రస్తుతం 7 టీఎంసీలు ఉన్నాయని, మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీటిని నింపి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2లో అవసరమయ్యే ఆయకట్టుకు ఖరీఫ్, రబీ పంటకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. వచ్చే యాసంగి పంటకు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలోని 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా అన్ని రిజర్వాయర్ నింపడంతో పాటు వాటి అనుసంధానంగా నిర్మించిన కాలువలు, చెరువులు చెక్ డ్యామ్‌ల అన్నింటిని నింపాలన్నారు. రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి రైతుసాగు ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు.



## సెమీకండక్టర్ ప్రాజెక్టుపై తెలంగాణకు
# కేంద్రం అన్యాయం చేసింది

- తెలంగాణ ప్రతిపాదనను కేంద్రం పక్కన పెట్టిందన్న శ్రీధర్ బాబు
- ఒక ఎకరా కేటాయించకపోయినా ఏపీకి ప్రాజెక్టుకు కేటాయించారన్న మంత్రి
- కేంద్రం నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉన్నాయని వ్యాఖ్య

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



సెమీకండక్టర్ ప్రాజెక్టు కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శించిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉన్నాయని చెప్పారు.

కేంద్రం విధానాలను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లో సహించబోదని అన్నారు. ప్రపంచ పెట్టుబడిదారులకు ఇలాంటి నిర్ణయాలు ఇబ్బందికరంగా ఉంటాయని చెప్పారు. సెమీకండక్టర్ ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రైమ్ లొకేషన్ లో 10 ఎకరాల స్థలం కూడా కేటాయించిందని తెలిపారు.

ఇదే ప్రాజెక్ట్ కు ఏపీ ప్రభుత్వం ఒక ఎకరా కూడా కేటాయించకపోయినా... కేంద్రం ఆ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. రాజకీయ కోణంలో తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకు అవమానకరంగా ఉన్నాయని మండిపడ్డారు.

## నిలిచిపోయిన కొత్వాల్‌గూడ ఎకో పార్క్ పనులు..
# కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

- కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై కేటీఆర్ ఫైర్
- రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టిందని మండిపాటు
- నిస్సహాయ ప్రభుత్వంలో నిస్సహాయ పాలన సాగుతోందని విమర్శ

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు.

హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఈరోజు వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు.

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని హిమాయత్ సాగర్ పక్కన 85 ఎకరాల్లో ఈ పార్క్ ను హెచ్ఎండీఏ అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే ఈ పార్క్ లో పక్షిశాలను ఏర్పాటు చేసి... దాదాపు 1,500 రకాల పక్షులను సేకరించి ఇక్కడి వాతావరణానికి అలవాటు చేస్తున్నారు. పిల్లల నుంచి పెద్దల వరకు ఒక రోజంతా అక్కడే గడిపేలా పలు అడ్వెంచరస్ గేమ్స్ ను కూడా రూపొందిస్తున్నారు. క్లైంబింగ్ వాల్, రోలర్ కోస్టర్, స్కై బ్రిడ్జ్, జాయింట్ స్వింగ్, హ్యూమన్ స్లింగ్ షాట్, జిప్ బైక్, 360 డిగ్రీల ఫ్లయింగ్ సైకిల్, రోప్ కోర్స్, బంగా ట్రంప్ లైన్ వంటివి ఇందులో ఏర్పాటు చేయనున్నారు.



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు..
# కోదండరామ్, అలీఖాన్ నియామకం రద్దు!

- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- కోదండరామ్, అలీఖాన్ ఎమ్మెల్సీల నియామకం రద్దు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణ



**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్ ):** తెలంగాణ ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ ఎమ్మెల్సీల నియామకంను రద్దు చేసింది. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను నిలిపివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ఇద్దరి నియామకాలను సవాల్ చేస్తూ.. దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఉన్న కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలను బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు ఈరోజు తీర్పు వెలువరించింది. కోదండరామ్, అలీఖాన్ ఎమ్మెల్సీల పదవులను రద్దు చేసింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని పేర్కొంది. గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, సామాజిక సేవకే గవర్నర్ కోటా అని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 17కి తదుపరి విచారణను వాయిదా వేసింది. గవర్నర్ కోటా నామినేషన్లలో రాజకీయ జోక్యం ప్రశ్నార్థకమైంది. భవిష్యత్తులో పారదర్శక నామినేషన్లకు దారితీసే తీర్పు అని చెప్పొచ్చు.

# తెలంగాణకు రెడ్ అలర్ట్

- భారీ నుంచి అతి భారీ వర్షా లు
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువ
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచన
- వాతావరణ శాఖ హెచ్చరికలు

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్ ):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం, గురువారం భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రం అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. మరోవైపు హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురంభీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేశారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. బుధవారం జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రమంతటా గురువారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఆరు వారాల్లో ప్లాన్ ఇవ్వండి!

- కంచ గచ్చిబౌలిలో నరికిన చెట్ల స్థానంలో పచ్చదనం పునరుద్ధరించాలి
- సవరించిన ప్రణాళికకు తెలంగాణ ప్రభుత్వానికి ఆరు వారాల గడువు
- చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ



**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):** హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తులుగా భావించే కంచ గచ్చిబౌలి ప్రాంతంలో నరికివేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 400 ఎకరాల భూమి విషయంలో అడవులు, వన్యప్రాణులు, సరస్సులకు ఎలాంటి నష్టం జరగకుండా చూసేలా సవరించిన ప్రణాళికను ఆరు వారాల్లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. కోర్టు ఆదేశాల మేరకు చెట్ల నరికివేతను పూర్తిగా నిలిపివేసినట్లు తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆ అభివృద్ధి సుస్థిరంగా ఉండాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పర్యావరణం, వన్యప్రాణుల ప్రయోజనాలను కాపాడుతూనే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వస్తే గతంలో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటామని, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తామని తెలిపారు. అయితే సమగ్ర ప్రణాళిక తయారు కోసం ఆరు వారాల సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది.

**ఏం జరిగింది?**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని ఈ భూమిలో ఐటీ మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ద్వారా వేలం వేయాలని ప్రభుత్వం భావించింది. దీనికోసం పెద్ద ఎత్తున చెట్లను నరికివేయడంతో పర్యావరణవేత్తలు, యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఆందోళన చేపట్టారు. దీంతో ఈ విషయాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఏప్రిల్‌లో విచారణ ప్రారంభించింది. ఏప్రిల్ 3న చెట్ల నరికివేతపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు, క్షేత్రస్థాయి పరిశీలనకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సీఈసీ)ని ఆదేశించింది. జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం, గతంలో విచారణ సందర్భంగా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. నరికివేసిన అడవిని పునరుద్ధరించాలని, లేదంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపాల్సి ఉంటుందని మే నెలలో హెచ్చరించింది. మంచి ప్రతిపాదనతో వస్తే కేసును ఉపసంహరించుకుంటామని, అయితే ధ్వంసమైన అడవిని మాత్రం కచ్చితంగా పునరుద్ధరించాలని కోర్టు స్పష్టం చేసింది.

## మనుషులకు ఆధార్..
# భూములకు భూధార్

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**

రాష్ట్ర వ్యాప్తంగా భూములకు భూధార్నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. అలాగే, రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని చెప్పారు. బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

లైసెన్స్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాయాలు పూర్తిగా ప్రజలకు స్నేహ పూర్వక వాతావరణంలో, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు వివరించగా, ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని తలెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.



## రాఖీ పండగకు రికార్డు స్థాయిలో
# మహిళల ప్రయాణాలు

**హైదరాబాద్ ఆగస్టు 12 (సిద్దిపేట పవర్):**



రాఖీ పౌర్ణమి సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయి. రాఖీ పండుగనాడు ఈ నెల 9న 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయగా.. ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ తిప్పింది.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సోదర, సోదరీమణుల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. విపరీతమైన రద్దీలోనూ మహాలక్ష్మిమహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు.

ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్ల రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పడానికి ఈ రాఖీ పండుగ రికార్డులే నిదర్శనమన్నారు. టీజీఎస్ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు


**దుబ్బాక సిద్దిపేట పవర్ ఆగస్టు 13 ప్రతినిధి**

కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ఎస్ నాయకులు అన్నా అంటే నేనున్నా అంటూ ఆప్యాయంగా పలకరించే అన్నయ్య.. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రజనీకాంత్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈరోజు దుబ్బాక లోని వంద పడకల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు, పాలు పంపిణీ చేయడం జరిగింది. రజనీకాంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా వేడుకుంటూ... రజనీకాంత్ రెడ్డి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు

## కంప్యూటర్ సర్టిఫికెట్లు అందజేత

**చేర్యాల, ఆగస్టు 13 (సిద్దిపేట పవర్)**

చేర్యాల ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో ఐఎంఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చేర్యాల నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు తమ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. అన్ని పరీక్షలు మరియు ప్రాజెక్టు పనులను సాఫల్యముగా పూర్తిచేసిన విద్యార్థులకు ధనుంజయ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ సుశీల రెడ్డి చేతుల మీదుగా కంప్యూటర్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది. వారు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు కంప్యూటర్ నైపుణ్యాలలో ప్రావీణ్యం సాధించి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలను సొంతం చేసుకుని స్థాయికి చేరుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తూ అభినందనలు తెలిపారు. నూతన బ్యాచ్ కొరకు అడ్మిషన్లు జరుగుతున్నవి, ఆశ కలిగిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు ఈ అవకాశమును ఉపయోగించు కోవాలని కొరినారు. కార్యక్రమంలో ఐఎంఐ ఫీల్డ్ కమిటీ అధ్యక్షులు టీ. డేవిడ్, సభ్యులు జాన్ బాబు ,పీటర్, మోహన్ రెడ్డి, కుమార్, టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆఫీస్ నుండి దివ్యంగుడిని బయటకు లాకెళ్లిన పోలీసుల పైన చర్యలు తీసుకోవాలి

**వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్**

**సిద్ది పేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసులో ప్రజావాణిలో తన సమస్యను చెప్పుకుందామని వచ్చిన రాజా గంగారం దివ్యాంగుడిని పోలీసులు కలెక్టర్ ఆఫీసులో నుండి బయటకు లాక్కెళ్ళిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జగదేవపూర్ మండల కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా విహెచ్పిఎస్ నాయకులు మాట్లాడుతూ వికలాంగులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వివక్షత చూపుతున్నారని అన్నారు. వికలాంగులు తమ సమస్యను చెప్పుకోవడానికి ప్రజావాణికి వచ్చినప్పుడు దగ్గరుండి అధికారులు దరఖాస్తులను తీసుకొని సమస్యను పరిష్కరించాల్సింది పోయి వికలాంగులను కలెక్టర్ ఆఫీస్ నుంచి బయటికి లాక్ కెళ్ళడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వికలాంగులకు పింఛన్లు పెంచుతామని వికలాంగులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పి వికలాంగుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వివక్షత చూపుతోందని అన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగిన ఘటన చాలా బాధాకరమైన ఘటన అన్నా రు జిల్లా మెజిస్ట్రేట్ ఉన్నప్పటికీ ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. రాజా గంగారం ఫిర్యాదును అధికారులు తీసుకొని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు గంగారం జరిగిన ఘటన మళ్లీ ఏ వికలాంగులకి జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు భూషత్తులు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సంఘం మండల అధ్యక్షులు భూమా దేవదానం ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య మండల కోశాధికారి దండు రవీందర్ ఉపాధ్యక్షులు బాలకిషన్ కర్రయ్య కార్యవర్గ సభ్యులు గుండు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రసవానికి గర్భిణీని మోసుకెళ్ళిన భర్త

**అడ్వకేట్ రామారావు ఫిర్యాదును స్వీకరించిన మానవ హక్కుల కమిషన్**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 13 ( సిద్దిపేట పవర్) :**

అమానవీయ పరిస్థితులలో సంగారెడ్డి జిల్లా నాగుల గిద్ద మండలంలోని మునియా నాయక్ తండాలో కౌషి బాయి అనే గిరిజన గర్భిణీ మహిళ ప్రసవించిన సంఘటన తెలిసిందే. ఎలాంటి రవాణ సౌకర్యాలు, సరైన రోడ్డు లాంటి మౌళిక వసతులు ఏవీ లేకపోవడంతో భర్త, కుటుంబ సభ్యులు 2.5 కిలోమీటర్లు గర్భిణీని మోసుకొని వెళ్లడంపై ప్రముఖ న్యాయవాది రామారావు ఇమ్మనేని దాఖలు చేసిన పిటిషన్ కు రాష్ట్ర మానవహక్కుల కమిషన్ స్పందించింది. పిటిషన్ ను స్వీకరించిన తెలంగాణా రాష్ట్రమానవ హక్కుల కమిషన్ 1865/36/26/2025 గా కేసు నమోదు చేసి విచారణ చేపట్టనుందని అధికారికంగా తెలిపినట్లు న్యాయవాది రామారావు ఇమ్మనేని మీడియాకు చెప్పారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**సిద్దిపేట పట్టణంలో ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ రఘు ఆధ్వర్యంలో డ్రగ్స్ రాహిత మాదకద్రవ్యాల పై ప్రతిజ్ఞ...**

**సిద్దిపేట పవర్ ఆగస్టు 13**

సిద్ది పేట పట్టణంలో ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ రఘు ఆధ్వర్యంలో డ్రగ్స్ రాహిత మాదకద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. బస్ డిపో సిబ్బంది అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ నా తోపాటు ఏ ఒక్కరూ డ్రగ్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజం లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంతో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని అన్నారు. అనంతరం మాట్లాడుతూ రాకి పండుగకు ఆర్టీసీ సిబ్బంది అందరూ బ్రాహ్మణమైన సేవలందించారని వారి గమ్యస్థానాలకు ప్రజలను చేర్చారని బస్ డిపో మేనేజర్ రఘు తెలిపారు. ప్రయాణికుల మన్ననలను పొందారని వారు తెలిపారు. డీసీఎండి మనం పడ్డ కష్టాన్ని గుర్తించి స్వీట్లు పంచమని తెలియజేయడం జరిగిందని బస్ డిపో మేనేజర్ రఘు తెలిపారు. కష్టించి పని చేస్తే మనం మనకు మంచి ఫలితం ఉంటుందని సందర్భంగా తెలిపారు. రాఖీ పండుగకి భోజనం చేసే సమయం ఉండకపోనందున సిబ్బంది కి భోజనాన్ని ప్యాక్ చేసి ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎండి కి కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు దీపావళి,, బతుకమ్మ , దసర ,సంక్రాంతి పండుగలకు కూడా మనం సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ రఘు తెలియజేశారు .ఆర్టీసీ అంటేనే సుఖమైన ప్రయాణం అని నమ్మకమైన ప్రయాణం అని తెలిపారు. ప్రజల యొక్క నమ్మకం మనం ఎప్పుడు నిలబెట్టుకోవాలని పనిచేయాలని మనమందరము పనిచేయాలని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బస్ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు**

సిద్ది పేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి పై జాతీయ జెండా ను ఎగరేద్దాం దేశభక్తిని చాటుదాం అనే నినాదంతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హైస్కూల్ మైదానం వద్ద ర్యాలీని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు కాసునగొట్టు సంతోష్, బాసంగారి వెంకట్, బీజేపీ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, కొత్త పల్లి వేణుగోపాల్, ఏబీవీపీ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ పాత బస్టాండ్ వరకు సాగింది. ర్యాలీలో విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... జాతీయ భావన పెంపే లక్ష్యంగా పల్లెలు, పట్టణాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు నేను ఇండియన్ అని చెప్పుకునే విధంగా యువత, విద్యార్థులను జాగృతం చేయడం తిరంగా ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పంద్రాగస్టు రోజున ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాలను ఎగరవేయాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి అమర వీరుల త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళా ఉద్యోగులు ముష్కరు స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించారని కొనియాడారు.












## ఒరేయ్ ,మార్వాడీలు గో బ్యాక్

**బరాబర్ మార్వాడి గో బ్యాక్ అంటాం**



తెలంగాణ సామాన్యుల మీద చెయ్యి వేయడానికి మార్వాడి వాడెవడు,వాళ్లకు సపోర్ట్ చేయడానికి మీరు ఎవరు..? మా ఆత్మ రక్షణకు, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి పక్క భూతద్దం పెట్టే చూస్తాం. తమ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టే పనిలో బిజెపి పార్టీ కంటే మించినోళ్లు ఎవరున్నారు. తెలంగాణ ప్రజలను బుర్ర ఉపయోగించాలని నువ్వు చెప్పడం ఏంటి.? అంటే నీ ఉద్దేశ్యంలో బ్రతకడానికి వచ్చిన మార్వాడీలు అగ్గి రాజేస్తూ, సామాన్య ప్రజానీకాన్ని అన్యాయంగా, దౌర్జన్యంగా దాడి చేస్తుంటే గో బ్యాక్ మార్వాడి అంటూ తన్ని తరమాకుండా చూస్తూ కూర్చోవాలని చెప్తున్నావా. ఈ మార్వాడీలు వేల,లక్షల రూపాయలు చందాల రూపంలో ఇస్తున్నారని మన తెలంగాణ ప్రజానీకం, వ్యాపారస్తులు అన్ని వేల, లక్షల రూపాయలు ఇవ్వ లేరనే కదా మీ బీజేపీ వాళ్లని పెంచి పోషిస్తుంది. దీనికి తోడు తెలంగాణ వాళ్ళకి పని చేతకాదని అంటావా, కొంచమైనా బుర్ర పెట్టి మాట్లాడుతున్నావా వందల ఏళ్లు పెట్టి చాకిరి చేసింది ఎవరు తెలంగాణలో నువ్వా నీ కుటుంబ సభ్యులా..? కొన్ని కొన్ని ఏరియాలలో బిహారీలు, గుజరాతీలు, హిందువులు మార్వాడీలు,ముస్లింలు కలిసి ఉన్నారని చెప్పడానికి కారణము ఇది ప్రజాస్వామ్య దేశం కాబట్టే కానీ సంఘటనని అంతా మతం వైపు మళ్లీ ఇస్తూ, మనుషులను మనుషులుగా చూడలేని మీ బీజేపీ పార్టీ తరపున భరతమాత పిల్లలందరూ కలిసి ఉండాలి అని చెప్తున్నావు బానే ఉంది కానీ ఇదే భారత దేశంలో ఎన్ని వేల కులాలుగా విడిపోవడానికి కారణం మీ బ్రాహ్మణిజమే అని చెప్పగలవా...? వందలాది ఉగ్రవాదుల దేశంలో చొరబడుతుంటే కేంద్ర ప్రభుత్వానికి ఉన్న ఇంటెలిజెన్స్ ఏం పని చేస్తున్నట్టు.? అదేవిధంగా రోహింగ్యాలను తిరిగి పంపడానికి కార్యాచరణ చేయాల్సింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే తప్ప సామాన్య ప్రజలు, సామాజిక ఉద్యమ కార్యకర్తల బాధ్యత అనడానికి మతి ఉండే మాట్లాడుతున్నావా.? మార్వాడి వ్యాపారస్తులను తన్ని తరిమితే తెలంగాణ ప్రజలు వ్యాపారస్థులుగా ఆర్థిక స్థితి మెరుగు పడుతుందని ఆలోచించకుండా, వాళ్ల దగ్గర జీతాలు ఉండాలని చెప్తావా..? గుజరాతి మార్వాడీలు ఎన్ని వ్యాపారాల్లో చొరబడి దోపిడీ చేస్తున్నారో సోయ లేకుండా వాటన్నింటికీ వత్తాసు మీరు పలికి తెలంగాణ ప్రజలను వ్యాపారాలు చేయకుండాదానికి కారణం మీరే అవుతూ అణచివేస్తున్నారని అర్థమవుతుంది. మీది ముమ్మాటికి ఖచ్చితంగా హిందూ ధర్మ పోరాటం కాదని తెలియజేస్తూ ప్రతి సంఘటనని మత పరమైన రాజకీయ అంశంగా జోడించి రాజకీయ అధికారంలోకి రావాలని చూసే అవకాశవాదులుగా గుర్తిస్తాం. మార్వాడీలు చేస్తున్న వ్యాపార దోపిడీకి అభిముఖంగా గళం ఎత్తుతున్న తెలంగాణ శ్యామ్ అన్నని గుడి దగ్గర తన్నులు తింటే ఎకరం గుడికి రాసిస్తాను అంటావా .? దీన్నిబట్టి ఇదే నీతి నిజాయితీగా ప్రకటిస్తూ మరోసారి పక్కా మార్వాడి గో గో బ్యాక్ అంటాం.

బాబు మహారా జ్
జై తెలంగాణ
జై హింద్
జై భారత్

## అత్తాపూర్ లో మ్యాచ్ ఆండ్ ప్యాచ్ బోటిక్వీన్ స్టూడియో

**హైదరాబాద్, ఆగస్ట్ 13 ( సిద్దిపేట పవర్ ) :**

మిసెస్ క్రియేటీవ్-2019 మిసెస్ లావణ్య అదారి తన డ్రీమ్ డిజైనర్ బోటిక్ షాపును మంగళవారం సిటీలోని అత్తాపూర్ లో ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. మ్యాచ్ ఆండ్ ప్యాచ్ బోటిక్వీన్ స్టూడియో పేరుతో ప్రారంభించిన ఈ బోటిక్ లో బ్రైడల్ కు సంబందించిన ఫ్యాషన్ దుస్తులు, చిక్ వెస్టన్ ఔట్ ఫిట్స్, అన్ని రకాల కస్టమ్ క్రియేషన్స్ లభిస్తాయని లావణ్య ఈసందర్బంగా మీడియాకు తెలిపారు. తమ వద్ద రెడిమేడ్ డ్రెస్సెస్,వెస్టన్ వేర్,ఎక్సుక్లూజివ్ ఫ్యాబ్రిక్స్, అన్ని రకాల కస్టమైజేషన్,సస్టేనేబుల్ డిజైనింగ్, బ్రైడల్ వేర్ లభిస్తాయని ఆమె వివరించారు. తన ఫ్యామిలి మెంబర్స్ సహాకారంతో బోటిక్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోటిక్ గ్రాండ్ ఓపెనింగ్ సెర్మనీ కి ఆమె అత్త, తల్లి, చీఫ్ గెస్ట్ లుగా హాజరయ్యారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ..లావణ్య ఎంతో ట్రెడిషన్ గా, ప్రేమతో తన అభిలాష కు అనుగుణంగా క్రియేటివిటితో ప్రారంభించిన మ్యాచ్ ఆండ్ ప్యాచ్ బోటిక్ విజయ వంతంగా సాగాలని, అందరి మన్ననలను అందుకోవాలని వారు దీవించారు. స్పెషల్ గెస్ట్ గా అటెండ్ అయిన మిసెస్ తెలంగాణ -2021 సుధా నాయుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో వరలక్ష్మి,నర్సింహా లావణ్య,అన్నపూర్ణ, కస్టమర్లు, తదితరులు పాల్గొన్నారు.





బిజేపీ తిరంగా యాత్రలో మెదక్ ఎంపీకి రాఖీ కట్టిన స్కూల్ విద్యార్థినిలు





# కనులపండువగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు

చేర్యాల, ఆగస్టు 13 (సిద్దిపేట పవర్)

మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకను ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో బుధవారం కనులపండువగా ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మామిడి తోరణాలతో పూలతో సుందరంగా అలంకరించారు.వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారు ఝామునుండే స్వామి వారి మూల విరాటుకు నెయ్యి, పంచామృతాభిషేకం నిర్వహించి, స్వామి వారికి ఎంతో వైభోపేతంగా మహా పంచామృత అభిషేకాలతో పాటు గణపతి హోమం, విశేషపుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించి లక్ష పుష్పార్చన మహా మంగళహారతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించగా అందరిని ఆలరించాయి. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్ధ ప్రసాదలతో పాటు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# పోలీసులు వృత్తి నిబద్ధతతో పనిచేయాలి...



## బదిలీ అయిన చిలకలగూడ సిబ్బందికి వీడ్కోలు...

సికింద్రాబాద్, ఆగస్ట్ 13 ( సిద్ధిపేట పవర్) :

పోలీసుల ప్రతిష్టను మరింత పెంపొందించేలా క్రమశిక్షణ, చిత్తశుద్ధి, నిబద్దతతో విధులు నిర్వహించాలని చిలకలగూడ ఎస్‌హెచ్ఓ అనుదీప్ పేర్కొన్నారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ నుంచి సిటీలోని పలు ఠాణాలకు ట్రాన్స్ఫర్ అయిన ఒక ఏఎస్ఐ, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, ఏడుగురు కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో, బాధితులకు అండగా ఉన్నామనే భరోసా ప్రజల్లో కల్పించేలా విధులు నిర్వహించాలని సూచించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ గౌడ్, అడ్మిన్ఎస్ ఐ ఆంజనేయులు, డీఎస్ఐ రాకేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పంద్రాగస్ట్ ఏర్పాట్ల పరిశీలన

**సిద్ది పేట పవర్, సిద్ది పేట అర్బన్:** ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే సిద్ది పేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ పరిశీలించండి జరిగింది. సీపీ మాట్లాడుతూ రాబోవు రెండు రోజులు వర్షాలు ఉన్నందున స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ అధికారులతో కలిసి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్ది పేట ఏసీపీ రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర దినోత్సవం – పండుగ కాదు, పోరాట స్మరణ దినం

రచన: ఆర్. అరవింద్

## భూమిక – జ్ఞాపకమవుతున్న ఆగస్టు 15

ప్రతి సంవత్సరం ఆగస్టు 15 వస్తే మనమందరం పతాకాలు ఎగురవేస్తాం, పాఠశాలల్లో, కార్యాలయాల్లో, గ్రామాల్లో, పట్టణాల్లో జెండా ఆవిష్కరణలు జరుగుతాయి. మనం "వందే మాతరం" అని నినదిస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకుంటాం.కానీ ఆ రోజు వెనుక ఉన్న అసలు చరిత్ర, ఆ రోజు వెనుక ఉన్న అగ్నిపర్వాలు, పోరాటాలు, త్యాగాలు - ఇవన్నీ మన మస్తిష్కంలో పూర్తిగా ఉన్నాయా? ఈ ప్రశ్న అడిగితే చాలామంది నిశ్శబ్దం అవుతారు.

## పాఠశాలల్లో స్వాతంత్ర బోధన – ఆవశ్యకత

పిల్లలకు స్వాతంత్రం అంటే కేవలం "ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి" అని పుస్తకాలు చెబుతాయి. కానీ స్వాతంత్రం అంటే కేవలం విదేశీ పాలన ముగింపు మాత్రమే కాదు, అది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విముక్తి కూడా.ఈ విషయం పిల్లలకు చెప్పకపోతే, వారు ఆగస్టు 15ని కేవలం పండుగరోజు, సెలవు రోజుగా మాత్రమే భావిస్తారు. అందుకే పాఠశాలలు, కాలేజీలు, గ్రామ సభలు - అన్నీ కలసి చరిత్రను సజీవంగా చెప్పాలి.

## వాస్తవ చరిత్ర – ప్రజల పోరాటాల సమ్మేళనం

మన చరిత్ర పుస్తకాలు కొన్ని పెద్ద నాయకుల పేర్లు మాత్రమే ప్రస్తావిస్తాయి - గాంధీ, నెహ్రూ, పటేల్... కానీ అసలు స్వాతంత్రం కోసం గోపాలకులు, కూలీలు, రైతులు, మత్స్యకారులు, గిరిజనులు, కార్మికులు పోరాడారు. వాళ్ల పేర్లు తరచుగా చరిత్రలో ఎక్కడా కనిపించవు. కానీ వాళ్ల రక్తం, చెమట, త్యాగం లేకపోతే, మనం ఈ రోజు త్రివర్ణ పతాకం ఎగురవేయలేము.

## చరిత్ర అధ్యయనం – ఎందుకు అవసరం

చరిత్ర తెలుసుకోకుండా భవిష్యత్తు నిర్మించలేము. మన స్వాతంత్రం ఒకరికి ఇచ్చిన కానుక కాదు, అది కోట్ల మంది పోరాడి సాధించిన హక్కు. మనకున్న స్వేచ్ఛ - ఓటు వేసే హక్కు, మాట్లాడే హక్కు, సమూహంగా కలిసే హక్కు - ఇవన్నీ పోరాట ఫలితాలు. ఇవి మనకు శాశ్వతం కావాలంటే, చరిత్రను తరతరాలకు అందించాలి.

భారతదేశం పరాయి పాలనకు ముందు భారతదేశం ఆంగ్లేయులకన్నా ముందు, వందల ఏళ్ల పాటు మొఘలులు, ఇతర విదేశీ శక్తులు పాలించారు. కానీ ఆంగ్లేయులు కొత్తగా ఆర్థిక దోపిడీ వ్యవస్థను తీసుకొచ్చారు. రైతుల భూములను లాక్కొని, పంటల బదులు నగదు పన్నులు వేసి, కార్మికులను బానిసలుగా మార్చి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేశారు.దీంతో మొదలైంది ప్రతిఘటన చరిత్ర.

## 1757–1857: శతాబ్దపు ప్రతిఘటన

1757లో ప్లాసీ యుద్ధం తరువాత ఆంగ్లేయుల పట్టు బలపడింది. కానీ ప్రతి దశలో రాజులు, పాలకులు, రైతులు, సైనికులు తిరుగుబాటు చేశారు. 1857లో సిపాయి తిరుగుబాటు ఒక మలుపు.మంగళ పాండే, ఝాన్సీ లక్ష్మీబాయి, తాంతియా టోపే, బహదూర్ షా జఫర్ - వీరంతా ప్రాణాలర్పించారు. ఈ తిరుగుబాటు విఫలమైనా, అది జాతీయ చైతన్యానికి బీజం వేసింది.

## జాతీయ కాంగ్రెస్ పుట్టుక

1885లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భవించింది. ప్రారంభంలో అది సభ్యసమాజ పద్ధతుల్లో పిటిషన్లు ఇచ్చే వేదిక మాత్రమే.కానీ గోపాల కృష్ణ గోఖలే, బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపత్ రాయ్ వంటి నాయకుల వల్ల అది పోరాట వేదికగా మారింది.తిలక్ చెప్పిన "స్వతంత్రం నా జన్మహక్కు" అన్న మాట జాతిని కదిలించింది.

## కార్మిక ఉద్యమాలు, వామపక్ష ఉద్భవం

20వ శతాబ్దపు మొదట్లో పట్టణ కార్మికులు, కూలీలు, రైతులు పెద్ద ఎత్తున సమ్మెలు చేశారు.1920-30 దశకాల్లో వామపక్ష భావజాలం పెరిగి, అసహకార ఉద్యమం, సివిల్ నిరసన ఉద్యమంలో ప్రజలు లక్షల సంఖ్యలో పాల్గొన్నారు. భూస్వాముల అన్యాయం, పన్నుల భారం, వలస పాలన దోపిడీ - ఇవన్నీ ప్రజలలో విప్లవ ఆలోచనలకు దారితీశాయి.



## క్విట్ ఇండియా, ఐఎన్ఏ – తుది దెబ్బ

1942లో మహాత్మా గాంధీ "భారత్ విడిచిపోండి" ఉద్యమం ఇచ్చారు. ప్రజలు జైళ్ళలోకి పోయినా, ఉద్యమం ఆగలేదు. సుభాష్ చంద్ర బోస్ నేతృత్వంలోని ఆజాద్ హింద్ ఫౌజ్ తూర్పు సరిహద్దుల వరకు ఆంగ్లేయులపై యుద్ధం చేసింది.ఈ రెండు శక్తుల ఒత్తిడి కారణంగా ఆంగ్లేయులు వెనక్కి తగ్గారు.

## స్వాతంత్రం వచ్చిన తర్వాత – అసంపూర్ణ స్వాతంత్రం

1947 ఆగస్టు 15 - భారతదేశం స్వతంత్రం అయ్యింది. కానీ ఆ స్వాతంత్రం ఆర్థిక, సామాజిక సమానత్వం ఇవ్వలేదు. పేదలు పేదగానే, కుల వివక్ష కొనసాగుతూనే ఉన్నాయి.వలస పాలన పోయినా, దేశీయ దోపిడీ శక్తులు ప్రజలను పీడిస్తున్నాయి.

## ప్రస్తుత సామాజిక-ఆర్థిక దృశ్యం

ఈ రోజుకి కూడా నిరుద్యోగం, భూమి లేని రైతులు, కూలీల దుర్భర జీవితం - ఇవన్నీ మన సమాజంలో ఉన్నాయి. విద్యా, ఆరోగ్య రంగాలు కూడా ప్రైవేటీకరణ వల్ల పేదలకు అందుబాటులో లేవు. ఈ పరిస్థితుల్లో స్వాతంత్రం పూర్తి కాలేదనే వాస్తవం అర్థమవుతుంది.

## ఇప్పటి కర్తవ్యాలు

మనకు ఇప్పుడు అవసరమైనది సామాజిక సమానత్వం కోసం పోరాటం ఆర్థిక స్వాతంత్రం సాధన విద్యా, ఆరోగ్య హక్కులు అందరికీ అందించడం భూమి, వనరులు ప్రజలకే చెందేలా చూడడం స్వాతంత్ర దినోత్సవం కేవలం జెండా ఎగురవేతతో పూర్తవదు - అది కొత్త పోరాటాల ఆరంభం కావాలి.

## ముగింపు – పండుగ కాదు, పోరాట దినం

స్వాతంత్ర దినోత్సవం పండుగ కాదు - అది ప్రజా పోరాటాల స్మరణ దినం. ఈ రోజు మనం కేవలం గతాన్ని గుర్తుచేసుకోవడమే కాక, భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం కావాలి. జెండా ఎగురవేయడమే కాదు - ఆ జెండా సూచించే స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలి.




# కాలభైరవ ప్లైవుడ్ మరియు హార్డ్వేర్ షాప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దుబ్బాక సిద్ది పేట పవర్ న్యూస్ ఆగస్టు 13 ప్రతినిధి** అక్బరు పేటభూంపల్లి మండలం సిద్ది పేట జిల్లా ఈరోజు అక్బరు పేటభూంపల్లి మండల కేంద్రంలోనీ నూతనంగా ఏర్పరిచినటువంటి కాలభైరవ ప్లైవుడ్ మరియు హార్డ్వేర్ షాప్ ను ప్రారంభించడానికి షాపు యజమాని వంగరి ఎల్లం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథులుగా ఆహ్వానించగా వారు ఈరోజు హాజరై ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం చైర్మన్ వెంకటయ్య శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు మాజీ సర్పంచ్ స్వరూపబుచ్చయ్య,కూతురు కుమార్, అతికం లింగం,దోమకొండ నరేష్,దేవరాజు, తదితరులు పాల్గొన్నారు




# అమరులను యాది చేసుకుందాం హక్కులకై పోరాడుదాం

- KGKS సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్
- చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు &KGKS నాయకులు పచ్చిమడ్ల సిద్దిరాములు గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**చేర్యాల, ఆగస్టు 13 (సిద్ది పేట పవర్)** ఈనెల 2 తేదీ నుండి 18 వ తేది వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా ఈరోజు చేర్యాల పట్టణం లో అమరుల యాదిలో చైతన్య యాత్ర బైక్ ర్యాలీ స్దానిక గాంధీ చౌరస్తా నుండి చుంచనకోట × రోడ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాలర్పించిన అనంతరం KGKS జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దీరాములు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీతా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ, కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం చేసిన కి:శే: చేర్యాల పట్టణానికి చెందిన కల్లు గీత అమరవీరులు అంబటి సత్యనారాయణ, గుడాల చంద్రయ్య, మేరిండ్ల శ్రీనివాస్ తదితర నాయకులకు నివాళర్పించారు,వారి చేసిన కృషి మరువలేనిదని,అలాగే హక్కుల కోసం సేవలు మరువలేనివి..



# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం..... వాటి సంరక్షణకు కృషి చేద్దాం..

దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఆగస్టు 13 ప్రతినిధి

దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామంలో మై భారత్ (భారతయువజనయువజనవ్యవహారాలశాఖ) సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' అంటే అమ్మ పేరుతొ ఒక మొక్క అనే మెగా క్యాంపెయిన్‌లో భాగంగా అమ్మ పేరున మొక్కలు నాటుదాం అనే కార్యక్రమానికి శ్రీకారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి మై భారత్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్,యువజన బాధ్యులు జోగు సాగర్ గారి చేతుల మీదుగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ పట్టణ యువజన సంఘాలు మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు అమ్మ పేరున మొక్కలు నాటుదాం పర్యావరణం రక్షిద్దాం అని వారు అన్నారు కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు మంచి వాతావరణం మంచి గాలి కోసం మొక్కలు పెంచాలని వారు అన్నారు భావితరాల కోసం మంచి వాతావరణాన్ని కల్పించడం కోసం మొక్కలను సంరక్షణ కోసం కృషి చేద్దామని వారు అన్నారు ఆరోగ్యమంతమైన సమాజం ఉండాలంటే మనం పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని వారు అన్నారు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక నినాదాన్ని ప్రకటిస్తున్నాం ఇంటికో చెట్టు ఊరంతవనం అని నినాదాన్ని ముందుకు తీసుకుపోదామని అన్నారు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసు జాంబవ యూత్ సభ్యులు సాగర్ మహారాజ్.రాజు బాబు చంద్రం తదితరులు పాల్గొన్నారు*



# మృతురాలి కుటుంబీకులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ.శ్రీ.బక్కి వెంకటయ్య గారు.

హరి సాయి కాలనీ. సిద్దిపేట జిల్లా ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాల్వ రేణుకా గారి కుటుంబీకులను పరామర్శించి వారి కుటుంబీకులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అలాగే వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భం లో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు రమేష్ సేటు,నందు ఉన్నారు.

